రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
సంపుటి : 02 సంచిక : 305 ఆదివారం 23-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## అందుకే ఇచ్చిన హామీలలో జాప్యం జరుగుతోంది: జూపల్లి కృష్ణారావు



- కేసీఆర్ చేసిన మితిమీరిన అప్పుల వల్లే హామీల అమలులో జాప్యం అవుతోందన్న మంత్రి
- సంక్షేమ పథకాలకు అవుతున్న ఖర్చు కంటే, కడుతున్న వడ్డీనే ఎక్కువగా ఉందని వెల్లడి
- తాము ఇచ్చే చీరలు ఇందిరాగాంధీ కట్టిన వాటిలాగే ఉన్నాయని వెల్లడి

2లో

## భారత్‌లో వరుస పేలుళ్లకు జైషే ప్లాన్.. విచారణలో విస్తుపోయే నిజాలు



- ఢిల్లీ పేలుడు కేసులో దేశవ్యాప్త కుట్ర బట్టబయలు
- రెండేళ్లుగా పేలుడు పదార్థాలు సేకరించిన డాక్టర్ ముజమ్మిల్
- రూ.26 లక్షల సొంత నిధులతోనే విధ్వంసానికి ప్లాన్
- తుర్కియేకి వెళ్లిన ముష్కరులు.. బయటపడ్డ విదేశీ లింకులు

2లో

## రైతులకు అన్యాయం జరగనివ్వం.. సీఆర్డీఏ మీటింగ్‌లో మంత్రి నారాయణ



- సీఆర్డీఏ కార్యాలయంలో ఈరోజు సమావేశమైన త్రిసభ్య కమిటీ
- రైతు జేఏసీ ప్రతినిధులు కూడా హాజరు
- రైతులు లేవనెత్తిన అంశాలపై చర్చ

2లో



## ట్రంప్ శాంతి ప్రణాళికకు పుతిన్ గ్రీన్ సిగ్నల్... ఉక్రెయిన్‌కు హెచ్చరిక!

- ట్రంప్ శాంతి ప్రణాళికకు ఆమోదం తెలిపిన పుతిన్
- ఇదే తుది పరిష్కారానికి ఆధారం కావచ్చని వ్యాఖ్య
- ప్రతిపాదనను తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- ఆత్మగౌరవం, అమెరికా మద్దతు మధ్య నలిగిపోతున్న ఉక్రెయిన్
- నిర్ణయం తీసుకోవడానికి ఉక్రెయిన్‌కు గురువారం వరకు గడువు

**రష్యా :** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 28-అంశాల శాంతి ప్రణాళికకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. 2022 నుంచి కొనసాగుతున్న ఈ భీకర యుద్ధానికి ఒక తుది పరిష్కారం కనుగొనడానికి ఈ ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకోవచ్చని ఆయన శుక్రవారం వ్యాఖ్యానించారు. టెలివిజన్‌లో చేసిన ప్రసంగంలో పుతిన్ ఈ విషయం వెల్లడించారు. అమెరికా నుంచి తమకు ప్రతిపాదన అందిన విషయాన్ని ధ్రువీకరించారు. "తుది శాంతియుత పరిష్కారానికి దీనిని ఆధారంగా ఉపయోగించుకోవచ్చని నేను నమ్ముతున్నాను" అని పుతిన్ పేర్కొన్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో జరిగిన చర్చల సందర్భంగా అమెరికా వైపు నుంచి కొన్ని సర్దుబాట్లు, సౌలభ్యం చూపాలని కోరినట్లు పుతిన్ తెలిపారు. కొన్ని క్లిష్టమైన సమస్యలు ఉన్నప్పటికీ రష్యా ఈ ప్రతిపాదనకు అంగీకరించిందని ఆయన వివరించారు. అదే సమయంలో ఈ ప్రతిపాదనను ఉక్రెయిన్ తిరస్కరిస్తే తీవ్ర పరిణామాలు ఉంట ాయని పుతిన్ హెచ్చరించారు. "ఒక వేళకీవ్ అధ్యక్షుడుజెలెన్స్కీఈ ప్రతిపాదనను

మిగతా 2లో

# ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరం

- ప్రధాని మోదీ - జీ20 సమావేశాల్లో ప్రధాని మోదీ
- మూడు కీలక ప్రతిపాదలను గురించి వివరించిన మోదీ


ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ ముఖ్యంగా మూడు చొరవలను ప్రతిపాదించారు. డ్రగ్స్ ముఠాలను కట్టడి చేయడానికి, అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందం, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20 లోని సభ్య దేశాలు చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.




**ఢిల్లీ :** 'ప్రస్తుత సమయంలో మన అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి. సమ్మిత, స్థిరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలి. సమగ్ర మానవతావాదం వంటి భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతాయి. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం ఆందోళనకరం. డ్రగ్ రాకెట్లు, ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థల సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జీ20 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి' అని ప్రధాని మోదీ తెలిపారు.

**గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు పిలుపు :** గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు ప్రధాని మోదీ ప్రతిపాందించారు. మనందరి సమిష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ అనుకూల జీవన విధానాలు, మానవ సమాజాన్ని బలపరిచే పద్ధతులను భద్రపరచడానికి ఈ నాలెడ్జ్ రిపోజిటరీని ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం ప్రపంచానికి సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి అవసరమని మోదీ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేస్తే మహమ్మారులను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. అందుకోసం జీ20 సభ్య దేశాల్లోని వైద్య నిపుణులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితికి వెంటనే ప్రతిస్పందించగల గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్ అవసరమని అన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ ఆఫ్రికాకు మద్దతుగానే ఉందని

మిగతా 2లో



## ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యం

- 8 నెలల గర్భిణి మృతిపై సీఎం ఆగ్రహం

- కాకినాడ, రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యుల నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడ, రాజమండ్రి ఆసుపత్రుల్లో వైద్య నిర్లక్ష్యంపై సీఎం ఆగ్రహం
- కాకినాడలో ఇంజెక్షన్ వికటించి 8 నెలల గర్భిణి మృతి
- రాజమండ్రిలో రోగికి గడువు ముగిసిన మందుల పంపిణీ
- బాధ్యులైన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు చంద్రబాబు ఆదేశం
- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని అధికారులకు హెచ్చరిక

2

- పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- ఘనంగా స్వాగతం పలికిన సీఎం
- సత్యసాయి సేవలు చిరస్మరణీయం: రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో సత్యసాయి శత జయంతి వేడుకలు
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- మానవ సేవే మాధవ సేవ అని బాబా చాటారన్న ముర్ము
- బాబా బోధనలు ప్రపంచ శాంతికి దోహదపడతాయన్న సీఎం చంద్రబాబు
- మానవ సేవలో సత్యసాయి ట్రస్ట్ ఆదర్శనీయమన్న నేతలు
- ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ కార్యక్రమం ప్రారంభం

## విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి మానవసేవలో కోట్లాది మంది భక్తులు: రాష్ట్రపతి





**అమరావతి :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ,య్యావుల కేశవ్, కందుల దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ముర్ము నేరుగా ప్రశాంతి నిలయానికి వెళ్లారు. కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. సత్యసాయి వందేళ్ల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రపతి ప్రసంగించారు. 'విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు

మిగతా 2లో




## కాకిలెక్కల డొల్లతనంపై.. సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి : కేటీఆర్

**హైదరాబాద్ :** అప్పులపై తప్పుడు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. సీఎం రేవంత్, మంత్రులు, కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై, ముఖ్యంగా గత ప్రభుత్వం చేసిన

మిగతా 2లో

## ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు సహా 37 మంది మావోయిస్టుల లొంగుబాటు

- డీజీపీ ఎదుట లొంగిపోయిన 37మంది మావోయిస్టులు
- వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు
- మిగతా వాళ్లు కూడా త్వరగా లొంగిపోవాలని సూచించిన డీజీపీ
- లొంగిపోయిన మావోయిస్టులు ఆయుధాలు అప్పగించినట్లు తెలిపిన డీజీపీ



2

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
ఆదివారం 23 నవంబర్ 2025

## ప్రభుత్వ ఏకో పార్క్ లో పిల్లలకు రుసుము కేటాయించడం పై స్పందించిన స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్




తొలి సమయం, వనపర్తి, నవంబర్ 22వనపర్తి మున్సిపాలిటీ పరిధి పార్కులపై జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం దృష్టి సాగించాలి.నేడు వనపర్తి పట్టణంలో వనపర్తి నియోజకవర్గ కంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ వనపర్తి పట్టణం లో ప్రభుత్వ ఏకో పార్క్ సందర్శించారు.

పార్క్ నిర్వాహకులు పార్కు కు వచ్చే విద్యార్థులతో డబ్బులు అడగటం పై ఆయన జిల్లా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడారు. పార్కు నిర్వహణ మరియు జీతాల కోసం కొద్దిపాటి రుసుము తీసుకుంటున్నామని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో కూడా చాలా వరకు కోట్ల రూపాయలతో వనపర్తి ప్రజల కోసం నిర్మించారు కానీ వాటి నిర్వహణ భాధ్యత పై పట్టించుకునే వారు లేరు.

వనపర్తి పట్టణ%శీ% లో చాలా పార్కులు ఉన్న వాటి నిర్వహణ పర్యవేక్షణ లేకపోవడం పై ప్రభుత్వం కూడా దృష్టి సాగించాలని కోరారు.ఏకో పార్కు కు వచ్చే పిల్లలకు,వృద్ధులకు ఉచిత ప్రవేశం కల్పించాలి.

ఇప్పటికే విద్యార్థులు మరియు వృద్ధులు ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతున్నారు . వారి శారీరక మానసిక అభివృద్ధి కోసం పార్కులు చాలా వరకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ గారు ప్రభుత్వం వనపర్తి పార్కులపై దృష్టి సాగించాలని కోరారు.

## చెక్కుల పంపిణీ చేసిన చుక్క రాజు మాజీ కౌన్సిలర్



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 22 స్థలం:- ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఈరోజు వనపర్తి క్యాంపు ఆఫీస్ దగ్గర గుజ్జుల వెంకటయ్య గారికి సీఎంఆర్ఎఫ్ చెక్కుఒక లక్ష, 100,000/ఇవ్వడం జరిగింది. మాజీ కౌన్సిలర్ చుక్కా రాజు,గారు ప్రత్యేక చొరవ తీసుకొని చెక్కు అందించడం జరిగింది, లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు,ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది.కార్యక్రమంలో సి నియర్ నాయకులు బోయ మురళి, %తీ% కిరణ్ నాగులాపల్లి రాము, గౌనికాడి మన్యం, పోలేపల్లి మోహన్ రాజ్, భాస్కర్, తైలం సాయి, చుక్క చింటూ, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా వైద్యాధికారి సాయినాథ్ రెడ్డికి ఘన సన్మానం.



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 22వనపర్తి జిల్లాకు నూతన వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సాయినాథ్ రెడ్డిని కెమిస్ట్స్ అండ్ డ్రగిస్ట్స్ హోల్ సేల్ మరియు రిటైల్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు నాగబంధి శ్రీనివాసులు శనివారం తన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మీలాంటి చురుకైన వైద్య అధికారుల కృషి ఎంతో ఉండాలని ఆకాంక్షించారు.

### 108,102, సర్వీస్ వినియోగంపై సమావేశం



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 22పెబ్బేరు మండలంలోని శనివారం రోజు పెబ్బేర్ పి హెచ్ సి లో 108,102, సిబ్బందితో అధికారులు సమావేశమై ,ఈ రెండు సర్వీసులను ప్రజలు ఆపద సమయంలో.వినియోగించుకోవాలని వారు కోరినారు . సిబ్బందిఎల్లవేళలాఅప్రమత్తమై ఉండి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిబ్బందికి సూచించినారు .సిబ్బంది సేవలను అధికారులు మెచ్చుకొని, ప్రత్యేకంగా అభినందించినారు .ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మేనేజర్ మహబూబ్, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ సుధా రాణి , సూపర్వైజర్ లీలమ్మ , హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ , డిఆర్ఓ రాజేష్, 108 పైలట్ ఖాజా మరియు 102 పైలట్ వేణు పాల్గొన్నారు.

## పార్టీలు ఎన్నికలకు సిద్ధమైతే బీసీలంతా ఎన్నికలు బహిష్కరించాలి.




తొలి సమయం, వనపర్తి, నవంబర్ 22పార్టీ పరంగా 42% రిజర్వేషన్లు అంటూ బీసీలకు మోసం... బీసీలకు అధికారం చేజిక్కొదనే కుట్ర పార్టీ గుర్తులు లేని ఎన్నికలకు పార్టీ పరంగా రిజర్వేషన్లా అగ్రకులాల వారు తమ ఆర్థికబలంతో బీసీలపై పోటీకి దిగుతారు.. అణగారిన బీసీ వర్గాలు అగ్రవర్ణాలపై ఎలా నెగ్గగలరుజాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు.రిజర్వేషన్లకు చట్టబద్ధత లేకుండా పార్టీలు సర్పంచ్ ఎన్నికలను సిద్ధపడితే బీసీ ద్రోహులుగా పరిగణిస్తామని బీసీ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు పేర్కొన్నారు. అసలు పార్టీ గుర్తులే లేని ఎన్నికలకు పార్టీల పరంగా ఎలా ఇస్తారని, గ్రామాల్లో ఒకే పార్టీ నుంచి వర్గాలుగా ఇద్దరు, ముగ్గురు పోటిలో ఉంటుంటారనీ బీసీలకు ఇస్తున్నామని పార్టీలు ఎలా చెప్పుకుంటాయని ప్రశ్నించారు. బీసీలు 60% రాష్ట్రంలో వుంటే పార్టీ పరంగా 42% అవకాశం కల్పిస్తామని 20% శాతం గెలిచే స్థితి లేకుండా కుట్ర పన్నుతున్నారని, అగ్రకుల నాయకులు ఆర్థిక బలంతో ఇండిపెండెంట్ గా దిగుతాయి అగ్రకులాలపై అనిచి వేయబడిన బీసీలు ఎలా నెగ్గగలరన్నారు. స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ చట్టబద్ధత కల్పించే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పి ఇప్పుడు గ్రామ పంచాయితీ కేంద్ర నిధులకై ఎన్నికలు నిర్వహిస్తామని సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవడం బీసీలను నమ్మించి మోసం చేయడేమెనని, బీసీలకు జరిగే నష్టంలో అది పెద్ద సమస్య కాదని, మార్చి నెల వరకు చట్టబద్ధతకు పోరాడండి. బీసీబంద్ కు అన్నీ పార్టీలు అప్పుడేమో మద్దతు ఇచ్చి ఇప్పుడు పార్టీలన్నీ ఎన్నికలకు సిద్ధమైతే బిసిలంతా ఎన్నికలను బహిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇండియా కూటమిలో 230 మంది ఎంపిలున్నా ఎప్పుడూ బీసీ రిజర్వేషన్లపై పార్లమెంట్ లో ప్రశ్నించలేదనీ, ప్రధానితో భేటీ కాలేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుంటే రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. గాంధీభవన్ లో ప్రకటించాల్సిన పార్టీ పరమైన రిజర్వేషన్లను కేబినెట్లో ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## న్యాయవాది గా పట్టా పొందిన ప్రజా నాయకులు ఎండి అఫ్రోజ్





తొలి సమయం పెబ్బేరు నవంబర్ 22పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన ఫారీదా బేగం మజీద్ మాజీ కో ఆప్షన్ సభ్యులు గారి కుమారుడు పెబ్బేరు మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులుగా అందరికీ సుపరిచితుడైన ఎండి..అఫ్రోజ్గారు.హైదరాబాదులోని మహాత్మా గాంధీ లా కళాశాలలో ఎల్.ఎల్.బి పూర్తి చేసి ఈరోజు తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసి ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి గారి చేతుల.మీదుగా.న్యాయవాదిగా పట్టా పుచ్చుకోవడం జరిగింది. న్యాయవాది వృత్తిలోకి అడుగుపెడుతున్న తరుణంలో వారికి బార్ కౌన్సిల్ సభ్యులు పలువురు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా అఫ్రోజ్ గారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలుగా కృషి చేస్తున్న మాకు న్యాయవృత్తిలో పేద ప్రజలకు రాజ్యాంగబద్ధంగా పేద ప్రజలకు న్యాయం చేసే ప్రతి అంశంలో వారికి వెన్న అంటూ ఉంటూ ప్రజాసేవ చేయడం కోసం న్యాయవృత్తి మరి ఎంతో పేద ప్రజలకు చేరువ చేస్తుందని ఆకాంక్షించడం జరిగింది. నన్ను ఈ స్థాయికి ఎదగడానికి కృషి చేసిన మా తల్లిదండ్రులకు మరియు బంధువులకు స్నేహితులకు రుణపడి ఉంటాను. అద్వకేట్ వృత్తిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎంఐఎం పార్టీ సభ్యులు పలు రాజకీయ పార్టీల నాయకులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తు వారు మరేంతో అభివృద్ధి పథంలోకి రావాలని ఆకంక్షించడం జరిగింది.

## కబడ్డీలో సత్తాచాటిన నరసింహ సాగారం ఆణిముత్యం

### తల్లిదండ్రులు గురువుల సహకారం తో జాతీయస్థాయిలో ప్రతిభ

### గ్రామంలో సంబరాలు

### జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే అభినందనలు

సుజాతనగర్ తొలి సమయం నవంబర్ 22 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం నరసింహ సాగర్ గ్రామంలో క్రీడల్లో వెలిసిన ఆణిముత్యం. చిన్నతనం నుండి ఆటలపై మక్కువతో చదువులో రాణిస్తూ ఏకలవ్య మోడల్ స్కూల్లో సీటు సాధించి విద్యలో ఉన్నతంగా ఎదిగి, మండల జిల్లా రాష్ట్రస్థాయిలలో ప్రతిభ కనబరిచిన దంసలపూడి లాస్య. పేదరికంలో తల్లిదండ్రులు అనుభవిస్తున్న పిల్లలను ఉన్నతవైపుకు నడిపించాలని వారి దృఢ సంకల్పం ఉన్నతవైపు నడిపించాలని ఆలోచనతో దంసలపురి లాస్యను తల్లిదండ్రులు చదివిస్తున్నారు. ఆమె క్రీడలలోనే కాక వ్యక్తిగత రాతలలో చిత్రలేఖనంలో ఆమె ఒక దిట్ట. ఎవరి చిత్రలేఖనం




అయినా అవలీలగా తన చేతి వేళ్ళతో చిత్రీకరించే ప్రతిభ ఆమె సొంతం. ఎంతో అనుకోగా ఒదిగి ఉండే ఆమె స్వభావం పలువురు అభినందించే స్థాయికి చేరింది. ఇటీవల కాలంలో 33 రాష్ట్రాలకు కలిపి ఒరిస్సాలో నిర్వహించిన కమిటీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్లో పాల్వంచ ఏకలవ్యమోడల్ స్కూల్ ( రామవరం) కబడ్డీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిపిన ఘనత దంసలపురి లాస్యది. ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది విద్యార్థులలో లాస్య ఒక ఆమెని ఏకలవ్య మోడల్ ప్రిన్సిపల్ అభినందించారు. ప్రతిభ కనబరిచిన వారిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అభినందించి. విద్యతోనే ప్రతిదీ సాధించవచ్చు అని మీరు కనబరిచిన ప్రతిభ అభినందించదగినదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చిత్రలేఖనాన్ని తన చేతి వేళ్ళతో లిఖించి అతనికి బహుకరించిన లాస్య ని కూనం నేని సాంబశివరావు ప్రశంసించారు. నర్సీ సాగారం గ్రామం ఉన్నత విద్యావంతులకు నిలయం అక్కడ చదువుకున్న వ్యక్తులు ఎంతోమంది ప్రపంచ దేశాలలో స్థిరపడి గ్రామానికి ఏదో ఒక రకంగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. రాబోవు రోజుల్లో లాస్య ఉన్నతమైన స్థాయికి ఎదగాలని గ్రామస్తులు ఆమెను అభినందించారు. కబడ్డీలో తెలంగాణ రాష్ట్రానికి ప్రథమ బహుమతిని అందించిన లాస్య అని గ్రామస్తులు శాలువాతో సత్కరించి స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయూ నిరసన




తొలి సమయం, ఇల్లందునవంబర్, 22.
కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4లేబర్ కోడ్ ల అమలు చేసే నోటిఫికేషన్ విడుదల చేసింది. దానికి వ్యతిరేకంగా స్థానిక బిల్డింగ్ వర్కర్స్ అడ్డపై సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం లేబర్ కోడ్ ల నోటిఫికేషన్ పత్రాలను దగ్ధం చేసిన తర్వాత తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ,29చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చినదని లేబర్ కోడ్ ల వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారే ప్రమాదం ఉందని వాపోయారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మెడలు వంచి కార్మిక చట్టాలు పునరుద్ధరించుకోవాలని బీఎంఎస్ మినహా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని సీఐటీయూ ఐక్య పోరాటాలు నిర్వహించనున్నది. అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక స్మృతులు చరిత్రాత్మక నిర్ణయం అని ఆత్మ నిర్భర్ భారత్ అని నిస్సిగ్గుగా గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో కామ నాగరాజు,మహమూద్,వెంకటేశ్వర్లు, సామెలు, రమేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి



తొలి సమయం నర్సింహులపేట నవంబర్ 22 : నర్సింహులపేట మండల కేంద్రంలో సీఐటీయూ మండల అధ్యక్షులు ఉస్మాన్ అధ్యక్షతన జరిగింది, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూకార్మిక వర్గం పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూ కార్మిక చట్టాలను రద్దు చేసి కోడ్ లను తీసికొచ్చిందన్నారు, హమాలి ఆటో యూనియన్ల కు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు జరగాలన్నారు .అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ,అన్ని రంగాల కార్మికుల హక్కులను కాపాడాలంటే ప్రభుత్వం పైన పోరాటం నిర్వహించాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ,టీచర్స్ మండల అధ్యక్షురాలు సమ్మెట లలిత ,సీఐటీయూ హమాలీ సంఘం అధ్యక్షుడు కోడి సంపత్ ,పుల్లయ్య, శ్రావణి ,సరిత, సోమిరెడ్డి, కవిత, రమేష్, రవి, వీరన్న, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక లేబర్ కోడ్లను నిరసిస్తూ దిష్టిబొమ్మ దగ్ధం



తొలి సమయం, ఇల్లందునవంబర్, 22.కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో కొత్తగా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ టి యు సి ఐ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇల్లందులో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కొత్తగా అమలయ్యే చట్టాలతో కార్మికులకు తీవ్రని నష్టం జరుగుతుందని జిల్లా కార్యదర్శి యాకుబ్ షావలి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ తీరని నిరసిస్తూ ప్రతులను దగ్ధం చేశారు. ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచిత ఇందిరమ్మ చీరలు- కోరం కనకయ్య.






తొలి సమయం, బయ్యారంనవంబర్, 22..తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా సోదరీమణులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి పథకంలో భాగంగా, బయ్యారం మండలంకు చెందిన మహిళ స్వయం సహయక సంఘాల సభ్యులకు ఉచిత ఇందిరమ్మ చీరలు. మరియు బయ్యారం మండలంకు చెందిన ముఖ్యమంత్రి గారి సహయనిధి పేరిట వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిధారులకు పంపిణీ చేసిన ఇల్లందు నియోజక వర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్



తొలి సమయం తెలుగు నవంబర్ 22తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ 6వ వార్డుకు చెందిన డాకూరి మరియమ్మ అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ మరణించగా వార్త తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ డాకూరి మరియమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు మంగళపల్లి మల్లయ్య రాయిశెట్టి ఉపేందర్ ఎర్ర రాజుకుటుంబ సభ్యులు డాకూరు వీరస్వామి డాకురు ఎలమంద డాకూరి రాజు డాకురు లక్ష్మి డాకూరి సుగుణ కూతుళ్లు తదితరులు బంధుమిత్రులు పాల్గొన్నారు

# బొమ్మగాని కోటమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో బంధువులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



తొలి సమయం, కామేపల్లినవంబర్, 22. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని కోటమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించడం వలన ఈరోజు జరిగిన దశ దిన కర్మ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

మృతురాలి కుటుంబసభ్యులను, బంధువులు ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీని మనమంతా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో ఇష్టా గోష్టి లో మల్లిబాబు యాదవ్ మాట్లాడారు ఈ కార్యక్రమంలోబానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ మృతురాలికుమారులు బొమ్మగాని ఉపేందర్, బొమ్మగాని రమేష్ ,బొమ్మగాని శంకర్ బొమ్మగాని సురేష్, సుమలత, బొమ్మ గాని పిచ్చయ్య, గురవయ్య శ్రీను, సురభి రమేష్ నాగేశ్వరరావు అనంతుల శ్రీను, పల్లె వెంకట్రాములు, బోనేపల్లి బాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో బాల్య వివాహాలు నిర్మూలన నినాదాలు, బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ



మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో బాల్య వివాహాలు నిర్మూలన నినాదాలు, బేటీ బచావో బేటీ పఢావో నినాదాలతో ర్యాలీ నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేయడం చట్టవిరుద్ధం అని బాల్యవివాహాలు చేసి బాలికల యొక్క బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని బాల్య వివాహాల నిర్మూలన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ కమలాదేవి , లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రెసిడెంట్ శ్రీదేవి, శారదగారు, అంగన్వాడీ సూపర్వైజర్స్, ఆంగన్వాడీ సభ్యులు, మండల లీగల్ సర్విస్ సభ్యులు, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ లు, ఆశాలు,పోలీస్ డిపార్ట్మెంట సఖి సభ్యులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్, దత్తు ఒకేషనల్ కాలేజీ యాజమాన్యం మరియు విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు నైట్ షిఫ్టులలో పనిచేసే స్వేచ్ఛ.. ఓవర్ టైంకు రెట్టింపు వేతనం.. కొత్త కార్మిక చట్టంలో కీలక మార్పులు!



మహిళలకు నైట్ షిఫ్టులలో పనిచేసే స్వేచ్ఛ.. ఓవర్ టైంకు రెట్టింపు వేతనం.. కొత్త కార్మిక చట్టంలో కీలక మార్పులు!

ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద కార్మిక సంస్కరణలలో భాగంగా, మోదీ ప్రభుత్వం నవంబర్ 21న దేశవ్యాప్తంగా 29 కాలం చెల్లిన కార్మిక చట్టాలను రద్దు చేసింది. నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను అమలు చేసింది. ఈ మార్పులు దేశ ఉపాధి, పారిశ్రామిక వ్యవస్థను పునర్నిర్వచించి, స్వావలంబన భారతదేశం వైపు ఒక చారిత్రాత్మక అడుగును సూచిస్తాయని ప్రభుత్వం పేర్కొంది.ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద కార్మిక సంస్కరణలలో భాగంగా, మోదీ ప్రభుత్వం నవంబర్ 21న దేశవ్యాప్తంగా 29 కాలం చెల్లిన కార్మిక చట్టాలను రద్దు చేసింది. నాలుగు కొత్త కార్మిక కోడ్‌లను అమలు చేసింది. ఈ మార్పులు దేశ ఉపాధి, పారిశ్రామిక వ్యవస్థను పునర్నిర్వచించి, స్వావలంబన భారతదేశం వైపు ఒక చారిత్రాత్మక అడుగును సూచిస్తాయని ప్రభుత్వం పేర్కొంది. కొత్త నియమాలు 400 మిలియన్లకు పైగా కార్మికులకు సామాజిక భద్రతాను కల్పిస్తాయి. ఇది గతంలో ఎన్నడూ సాధ్యం కాని సంస్కరణలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది

.1. ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త నిబంధనలుదేశంలోని అనేక కార్మిక చట్టాలు 1930-1950 మధ్య తీసుకువచ్చినవి మాత్రమే అమలు చేయడం జరుగుతోంది. అవి గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫామ్ కార్మికులు, వలస కార్మికులు వంటి ఆధునిక పని పద్ధతులను కూడా ప్రస్తావించలేదు. కొత్త కార్మిక చట్టాలు వారందరికీ చట్టపరమైన రక్షణను అందిస్తాయి.

2. అపాయింట్‌మెంట్ లెటర్ తప్పనిసరి, సకాలంలో జీతం!

ఇప్పుడు, ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా నియామక పత్రం జారీ చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా కనీస వేతనం అమలు చేయాల్సి ఉంటుంది. సకాలంలో వేతనాలు చెల్లించడం చట్టపరమైన బాధ్యత అవుతుంది. ఇది ఉపాధి, ఉద్యోగుల రక్షణలో పారదర్శకతను పెంచుతుంది.

3. ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య తనిఖీ

40 ఏళ్లు పైబడిన ఉద్యోగులకు సంవత్సరానికి ఒకసారి ఉచిత ఆరోగ్య తనిఖీలు అందుతాయి. మైనింగ్, రసాయనాలు, నిర్మాణం వంటి ప్రమాదకర రంగాలలో పనిచేసే వారికి పూర్తి ఆరోగ్య కవరేజ్ లభిస్తుంది.

4. కేవలం 1 సంవత్సరం సర్వీస్ కు గ్రాట్యుటీ

గతంలో ఐదు సంవత్సరాల సర్వీస్ తర్వాత లభించే గ్రాట్యుటీ, ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం శాశ్వత ఉద్యోగం తర్వాత అందుబాటులో ఉంటుంది. ఇది ప్రైవేట్ రంగ ఉద్యోగులకు ఒక ప్రధాన ప్రయోజనం.

5. పని చేసే మహిళలకు కొత్త సౌకర్యాలు

మహిళలు ఇప్పుడు సమ్మతి, భద్రతా చర్యలతో రాత్రి షిఫ్టులలో పని చేయవచ్చు. కొత్త కోడ్ సమాన వేతనం, సురక్షితమైన కార్యాలయాన్ని ఎంచుకోవచ్చు. లింగమార్పిడి ఉద్యోగులకు కూడా సమాన హక్కులు ఉన్నాయి.

6. మొదటిసారిగా గిగ్-ప్లాట్‌ఫారమ్ కార్మికులకు చట్టబద్ధత

ఓలా-ఉబర్ డ్రైవర్లు, జొమాటో-స్విగ్గీ డెలివరీ భాగస్వాములు, యాప్ ఆధారిత కార్మికులు ఇప్పుడు సామాజిక భద్రతా ప్రయోజనాలను పొందుతారు.

వారి టర్నోవర్‌లో 1%-%2% వాటాను అందించాల్సి ఉంటుంది. మీ %ఖాాచీ%ని లింక్ చేయడం వలన మీరు రాష్ట్రాలు మారినప్పటికీ ప్రయోజనాలు కొనసాగుతాయి.

7. డబుల్ ఓవర్ టైం జీతంఉద్యోగులు ఇప్పుడు రెట్టింపు రేటుతో ఓవర్ టైం జీతం పొందుతారు. ఇది ఓవర్ టైం చెల్లింపులలో పారదర్శకతను నిర్ధారిస్తుంది.

8. కాంట్రాక్ట్ కార్మికులకు శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే రక్షణ

కాంట్రాక్టు కార్మికులకు ఇప్పుడు కనీస వేతనాలు, సామాజిక భద్రత, ఉద్యోగ హామీలు కూడా లభిస్తాయి. వలస, అసంఘటిత కార్మికులను కూడా రక్షణ చట్రంలో చేర్చనున్నారు.

9. పరిశ్రమలకు సమ్మతి సులభం

ఒకే లైసెన్స్, ఒకే రిటర్న్ వ్యవస్థను అమలు చేయడం జరుగుతుంది. ఇది కంపెనీలపై సమ్మతి భారాన్ని తగ్గిస్తుంది. పరిశ్రమలకు రెడ్ టేప్ నుండి ఉపశమనం అందిస్తుంది.

10. కార్మికులు-కంపెనీ వివాదాలకు కొత్త పరిష్కారం

ఇప్పుడు ఇన్స్‌పెక్టర్-కమ్-ఫెసిలిటేటర్ వ్యవస్థ అమలు చేయడం జరుగుతుంది. ఇక్కడ అధికారులు శిక్షాత్మక చర్యల కంటే మార్గదర్శకత్వంపై దృష్టి పెడతారు. ఉద్యోగులు నేరుగా ఫిర్యాదులు దాఖలు చేయడానికి ఇద్దరు సభ్యుల ట్రిబ్యునళ్లు ఏర్పాటు చేస్తారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం అనే లక్ష్యం వైపు కొత్త కార్మిక సంకేతాలు బలమైన పునాది వేస్తాయని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

ఈ సంస్కరణలు వేతనాల కోడ్ 2019, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, సామాజిక భద్రతా కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 కింద అమలు చేయడం జరుగుతుంది.

# కేరళ లాటరీ జాక్‌పాట్‌రూ.12కోట్లు గెలుచుకున్న అజ్ఞాత వ్యక్తి

కేరళకు చెందిన ఓ వ్యక్తికి అదృష్టం వరించింది. పూజా బంపర్ లాటరీలో విజేతగా నిలిచి ఏకంగా రూ.12 కోట్లు దక్కించుకున్నాడు. పూజా బంపర్ లాటరీ ఫలితాలను కేరళ లాటరీ శాఖ శనివారం అధికారికంగా ప్రకటించింది. అందులో %జీణ% 545542 అనే టికెట్ నంబర్‌కు రూ.12 కోట్ల మొదటి బహుమతి లభించింది. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున అధికారిక వేడుకలు నిర్వహించలేదు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న డ్రా తిరువనంతపురంలోని గోరి భవన్‌లో జరిగింది.పూజా బంపర్ () లాటరీలో మొదటి ప్రైజ్ కొట్టిన టికెడ్‌ను పాలక్కాడ్‌లోని ఏజెంట్ ఎస్.సురేశ్ విక్రయించారు. దాదాపు మూడు వారాల క్రితం టికెట్ కొనుగోలు చేసిన స్థానికుడిని విజేతగా భావిస్తున్నారు. అయితే విజేత ఎవరో అధికారికంగా తెలియలేదు. విజేత పన్ను మినహాయింపుల తర్వాత రూ.6 కోట్లు అందుకోనున్నాడు. కాగా, తాను టికెట్ అమ్మిన వ్యక్తి లాటరీ మొదటి బహుమతి గెలుచుకోవడంపై ఏజెంట్ సురేశ్ సంతోషం వ్యక్తం చేశారు. టికెట్ కొనుగోలు చేసిన వ్యక్తి స్థానికుడు అయ్యే ఛాన్స్ ఉందన్నారు. తమ ఏజెన్సీ ద్వారా వరుసగా పెద్ద విజయాలు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.అలాగే పాలక్కాడ్‌లోని మొదటి బహుమతి గెలుచుకున్న టికెట్‌ను విక్రయించిన కింగ్ స్టార్ లాటరీ ఏజెన్సీ పక్కనే ఉన్న మూకాంబిక లాటరీ ఏజెన్సీ విక్రయించిన టికెట్ కు రూ.కోటి విలువైన రెండో బహుమతి లభించింది. 10 సిరీస్ లలో ప్రతిదానికీ రూ.కోటి చొప్పున సెకండ్ ప్రైజ్ ఉంటుంది.

# పిల్లలతో ప్రయాణమా..?

ప్రయాణమంటేనే సహజంగా అలసట, ఒత్తిడి ఉంటాయి. అసౌకర్యం కూడా ఉండే తీరుతాయి. మరి అలాంటి ప్రయాణంలో పెద్దలే మంచాన పడతారు. ఆ ప్రయాణాన్ని చిన్న పిల్లలతో చేయాల్సి వస్తే చాలా జాగ్రత్తలు అవసరం. మాట వింటూ, చెప్తే అర్థం చేసుకునే పిల్లలైతే చెప్పినట్టు వింటారు. పిల్లలతో అనవసరమైన ఒత్తిడి ఎందుకు అనుకుని ఇష్టమైన ప్రదేశాలకు ప్రయాణాన్ని మానుకుంటే జీవితంలో ఎంతో కోల్పోయినట్లే. పిల్లలు మారాం చేస్తారని, రోగాలబారిన పడతారని వెనకడుగు వేస్తే అంతే సంగతులు. వారు ప్రయాణంలో తోడుంటే నవ్వులతో పాటు ఆనందాల జ్ఞాపకాలను కూడా మూటగట్టుకోవచ్చు. కాబట్టి వారితో ప్రయాణం మానేయాలన్న ఆలోచన రానివ్వకపోవడం మంచింది. అలాగని వారితో ప్రయాణం చేయడం అంత సులభం కూడాకాదు. అటువంటి సందరాలేలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.



**కెమెరా ఇవ్వండి :**

ఊహ తెలిసిన పిల్లలైతే సమాజం మీద, ప్రయాణం మీద ఎంతోకొంత అవగాహన ఉంటుంది. అలాంటప్పుడు ఈ చిట్కా బాగా పని చేస్తుంది. పిల్లలకు కెమెరాలు ఇవ్వడానికి ప్రయత్నించండి. చుట్టుపక్కలనున్న ప్రదేశాల్లో వారికి నచ్చినవి అందులో బంధించమని వారిని ప్రోత్సహించండి. వారిని ఆకర్షించే వస్తువులపై మీరు ఓ కన్నేయండి. వాళ్ళ ఎత్తుల్లోంచి, వారిని ఆకర్షించే ఫొటోలు చూసిన తరువాత మీరు ఆశ్చర్యపోవచ్చు కూడా. జంతువులు, చెట్లు, రోడ్లు, ప్రక ృతి వంటివి వాటిని వాళ్ల చూపు ద్వారా ఎలా ఉందో గమనించి వీలైతే సలహాలు, సూచనలు ఇవ్వండి. అవెలా ఉన్నాయో చెప్పి వారిని ప్రోత్సహించండి.

**అసౌకర్యం అనిపించినా**

పిల్లలతో ప్రయాణమంటే చాలా ఓపిక, సహనం అవసరం. పిల్లలను కొత్త ప్రదేశాలకు తీసుకెళ్తే అక్కడ వారిని ఆకర్షించేవి చాలా ఉంటాయి. వాళ్లకు ఏదైనా నచ్చితే అంత తొందరగా విడిచిపెట్టరు. ఎయిర్‌పోర్ట్, బస్టాండులు, రైల్వే స్టేషన్లలో పిల్లలను ఆకర్షించేందుకు మరింత అందంగా ముస్తాబు చేసి పెడతారు. పర్యాటక ప్రదేశాల్లో అయితే చెప్పనక్కర్లేదు. అలాంటప్పుడు వాళ్లపై అరవకుండా అర్థమయ్యేలా వివరించాలి. ఆయా ప్రాంతాల్లో ఏదైనా నచ్చినట్లు అనిపిస్తే అక్కడ కాసేపు ఉండగలగాలి. పిల్లలు నచ్చిన వాటితో సమయాన్ని గడుపుతున్నప్పుడు మీరు వారిని ఇబ్బంది పెట్టడం సరికాదు. మీకు కొంత అసౌకర్యంగా అనిపించినా, వారు నచ్చినట్టు ఉండేలా మీరు చేయగలగాలి.

**వాతావరణ మార్పులు**

ఒక్కో జిల్లాకు ఒక్కో వాతావరణం ఉంటుంది. అలాంటిది రాష్ట్రాలు, బార్డర్లు దాటి పోతే అక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుందో ముందే ఊహించలేం. అందుకే వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉండాలి. వాతావరణ మార్పులు పిల్లల ఆరోగ్యంపై కచ్చితంగా పడతాయి. అందుకే, పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దాంతో, మీ పిల్లలు కొత్త ప్రదేశంలో కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటారు. పిల్లలకు వేసే దుస్తుల విషయంలో అశ్రద్ధ వహించడం మంచిది కాదు.



**మెడిసిన్స్ మర్చిపోవద్దు**

ప్రయాణంలో మీ పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు వచ్చినా జాగ్రత్త పడాలి. సరిగ్గా తినకపోయినా, సాధారణంగా ఉండకపోయినా, ఎందుకు అలా ఉంటున్నారో తెలుసుకోండి. వీలైతే ప్రయాణానికి ముందు పిల్లల డాక్టర్‌ని సంప్రదించి మందులు తీసుకెళ్లండి. ఎందుకైనా మంచిది, మీతో పాటు ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి పట్టుకెళ్ళడం మర్చిపోకండి.

**మొబైల్ యాప్‌లు**

ప్రయాణంలో యాప్‌లు చాలా అవసరం అవుతాయి. లొకేషన్ దగ్గర్నుంచి,ఫుడ్ వరకు అన్ని ఏర్పాట్లు, వసతులు యాప్‌లలో దొరుకుతున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకించి బొమ్మలు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ మీ పిల్లలు మిమ్మల్ని అసౌకర్యానికి గురి చేస్తుంటే గేమ్ యాప్ ఓపెన్ చేసి వారి చేతికి మొబైల్ ఇచ్చేయండి. పిల్లలు రంగులు వేసే పుస్తకాలను కూడా మీరు పట్టుకెళ్ళవచ్చు.



## సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రక ృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.


## నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రక ృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు.

కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.



## పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందులోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రక ృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బ ృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రక ృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రక ృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హొటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

ఆదివారం 23 నవంబర్ 2025

# లస్ట్ స్టోరీస్ నికిత బాస్ లేడీ వైబ్స్ వైరల్



లస్ట్ స్టోరీస్ అనగానే కియరా అద్వాణీ, తమన్నా లాంటి అగ్ర నటీమణులే కాదు, నిఖిత దత్తా లాంటి నేటితరం ట్రెండీ నటిని కూడా అభిమానులు వెంటనే గుర్తు పట్టేస్తారు. లస్ట్ స్టోరీస్క, బీర్ సింగ్, ది బిగ్ బుల్, గోల్డ్ వంటి చిత్రాలలో నటించింది నికితా దత్తా నటిగా తనని తాన నిరూపించుకుంది. ఈ భామ అందచందాలు నటనకు ప్రత్యేకించి ఫాలోయింగ్ ఏర్పడింది. సోషల్ మీడియా క్వీన్ గాను నిఖితకు భారీ అనుచరులున్నారు. బికినీలు స్విమ్ సూట్లతో దుమ్ము దులిపేయడం నికిత ప్రత్యేకత. ఇప్పటికే తన సోషల్ మీడియాల్లో ఇలాంటి ఫోటోలకు కొదవేమీ లేదు. షర్ట్ బటన్ తీసేసి.. ఓర చూపులతో తెలుగమ్మాయి నికితా లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. ఈసారి మునుపటి కంటే డిఫరెంట్ లుక్, ట్రెండీ బ్యాక్ డ్రాప్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. నికిత బ్లేజర్ లో బాస్ లుక్ వైబ్స్ తో మెరిపించింది. నిఖిత హాట్ ఫోటోషూట్ ప్రస్తుతం వెబ్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. హాట్‌నెస్ ఓవర్ లోడెడ్ అని ఒక అభిమాని వ్యాఖ్యానించగా.. ఫైర్ ఈమోజీలను కొందరు షేర్ చేసారు.

అందాల విందులో హద్దులు చెరిపేసిన జూ.ఐశ్వర్యరాయ్ కెరీర్ మ్యాటర్ కి వస్తే.. నిఖిత చివరిగా రాకెట్ గ్యాంగ్ చిత్రంలో తానియాగా కనిపించింది. మ్యూజికల్ సూపర్‌నేచురల్ కామెడీ డ్రామా చిత్రమిది. ఈ చిత్రంలో అమర్‌బీర్‌గా ఆదిత్య సీల్- జాసన్ థామ్ నటించారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ హర్ బచ్చా హై రాకెట్ పాటలో ప్రత్యేక పాత్రలో (ఏంజెల్‌గా) కనిపించాడు. నీరజ్ పాండే రూపొందించిన ఖాకీ: ది బీహార్ చాప్టర్ వెబ్ సిరీస్‌లో కూడా నికితా కనిపించింది. ఇందులో కరణ్ టాకర్ (ఐపీఎస్ అమిత్ లోధాగా) ప్రధాన పాత్రలో నటించారు. క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో నిఖిత అమిత్ భార్య తనూ లోధా పాత్రను పోషించింది.



# స్పైసీ లుక్‌లో రకుల్ జిగేల్



టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్ లలో రకుల్ ప్రీత్ సింగ్ ఒకరు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు చాలా ముద్దుగా ఉన్న రకుల్ ఆ తర్వాత జిమ్, వర్కౌట్స్, ఫిట్నెస్ మీద ఫోకస్ పెట్టి చాలా సన్నపడింది. అలా సన్నపడిన తర్వాత ఒకప్పటి రకుల్ ని మిస్ అయ్యాం అని చాలా మంది ఫీలయ్యారు. అయితే, ఇప్పుడు మళ్లీ పాత రకుల్ ని చూసిన ఫీల్ కలిగింది. రకుల్ తన అందంతో అభిమాను లను మెస్మరైజ్ చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది. సోషల్ మీడియాలోనూ చాలా చురుకుగా ఉంటుంది. తాజాగా రెండు కలర్ ప్రింటెడ్ ఫ్రాక్ ధరించింది. ఆ డ్రెస్ లో రకుల్ రెడ్ కలర్ లాగే హాట్ గా స్పైసీగా కనపడు తోంది. అయితే, ఈ ఫోటోల్లో రకుల్ చాలా అందంగా కనపడుతున్నారు. ఆ మధ్య మరీ సన్నపడినా, ఇప్పుడు పాతరకుల్ చూసిన అనుభూతి కలుగుతోంది. స్వయంభు.. ఎవరీ సుందరి.. ఎంతందమైన శిల్పం? అందుకే, ఆమె అందం రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. ఈ ఫోటోల్లో తన ఎద అందాలు కనిపించేలా ఆమె ఫోటోలకు ఫోజులు ఇవ్వడం విశేషం.

ఫోటోలు చాలా హాట్ గా ఉన్నాయని, క్రేజీగా ఉన్నాయని , వావ్ అంటూ ఎక్కువ మంది కామెంట్స్ చేస్తుండటం విశేషం. కాగా, రకుల్ కెరటం సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ తో హిట్ కొట్టింది. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసింది లేదు. తెలుగులో దాదాపు స్టార్ హీరోలు అందరితోనూ ఆడిపాడింది. స్టార్ హీరోలందరితోనూ ఆడిపడిన ఆమె ఆ తర్వాత బాలీవుడ్ కి షిఫ్ట్ అయిపోయింది. సైరా తరువాత.. మళ్ళీ ఇప్పుడిలా.. అక్కడ, ఆమెకు వెంట వెంటనే చాలా సినిమాల్లో ఆఫర్లు వచ్చాయి. అవి కనుక హిట్ అయ్యి ఉండిఉంట, బాలీవుడ్ లో పాతుకుపోయేది. కానీ, ఆమె నటించిన ఏ సినిమా బాలీవుడ్ లో సక్సెస్ కాలేకపోయింది. దాదాపు ఐదు సినిమాల్లో నటించినా, అన్నీ ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నాయి. దీంతో, గోడకు కొట్టిన బంతిలా మళ్లీ దక్షిణాదిన ఆఫర్ల కోసం ప్రయత్నాలు మొదల్నుపెట్టింది. తెలుగులో అయితే, ఎలాంటి ఆఫర్లు లేవు కానీ, తమిళం నుంచి ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది.

# స్వయంభు.. ఎవరీ సుందరి.. ఎంతందమైన శిల్పం?



ట్యాలెంటెడ్ హీరో నిఖిల్ ఇటీవలే తన కెరీర్ ల్యాండ్‌మార్క్ (20వ) సినిమా 'స్వయంభు' కోసం మార్షల్ ఆర్ట్స్ లో కఠోర శిక్షణ కోసం వియత్నాం వెళ్లాడు. ఈ చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకుడు కాగా, ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను భువన్ - శ్రీకర్ నిర్మించనున్నారు. నిఖిల్ లెజెండరీ యోధుడి పాత్రలో నటించేందుకు ఆయుధ పోరాటం, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో శిక్షణ తీసుకున్నాడు. నమ్మశక్యం కాని వార్ సీక్వెన్సులతో అలరించే ఈ సినిమాలో అతడు కొన్ని అసాధారణ స్టంట్స్ లో కనిపించనున్నాడు. సైరా తరువాత.. మళ్ళీ ఇప్పుడిలా.. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం.. ప్రతిభతో మెరిసిపోయే అందం, బ్యాక్ టు బ్యాక్ బ్లాక్‌బస్టర్స్‌తో దూసుకుపోతున్న సంయుక్త మీనన్ ఇందులో కథానాయికగా నటిస్తోందని తెలిసింది. ఈరోజు సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఆకర్షణీయమైన పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఒక పెద్ద కోట ముందు, భారీ ఆభరణాలతో కూడిన యువరాణి శిల్పంలా సంయుక్త రూపం ఆకట్టుకుంటోంది. అక్కడ ఉన్న అందమైన శిల్పం సంయుక్త చేతిపై ఒక పక్షి వాలి ఉంది. అది తన ప్రియుడి నుంచి ఎలాంటి కబురందించిందో సినిమాలోనే చూడాలి. సారీ చెప్పిన ఏ.ఆర్.రెహమాన్.. అసలేమైంది? స్వయంభూ టాలీవుడ్ లో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కుతున్న భారీ చిత్రం. రవి బస్రూర్ సంగీతం అందించనుండగా, మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎం ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి వాసుదేవ్ మునెప్పగారి డైలాగ్స్ అందించారు. ఫిజికల్ మేకోవర్‌లో ఉన్న నిఖిల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లెజెండరీ యోధుడిగా అద్భుతంగా కనిపించాడు. కార్తికేయ 2 తో బ్లాక్ బస్టర్ అందుకున్న నిఖిల్ మాంచి జోష్ తో వరుస సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# డార్క్ థీమ్‌పై శ్రుతిహాసన్‌కి ఎందుకంత మోజు?

వ్యక్తిగత జీవితంలోని అన్ని ఎమోషన్స్ ని ఫేస్ చేసి చివరికి కరెక్షన్ మోడ్ లో ఉంది శ్రుతిహాసన్. తొలుత విదేశీ ప్రియుడు మైఖేల్ తో ప్రేమలో భంగపాటు, అనంతరం డూడుల్ ఆర్టిస్టు శంతను హజారికాతో స్నేహం వగైరా వ్యవహారాలు తెలిసినవే. ప్రస్తుతం శంతను చెంతనే ఉంటే శ్రుతి అన్నిటినీ మరిచి ఎంతో హాయిని ఆస్వాధిస్తోంది. ఇక తమ మధ్య అభిరుచులు కలిసాయి గనుకే ఈ స్నేహం ఇలా ఎప్పటికీ అనంతంగా కొనసాగుతుందంటూ శ్రుతి ఇంతకుముందే ధృవీకరించింది. ఇక శ్రుతిహాసన్ వ్యక్తిగత ఫ్యాషన్ ఎంపికల్లో డార్క్ థీమ్ కి ఎప్పుడూ శంతను కూడా సపోర్ట్ గానే ఉన్నాడు. ఎంపిక చేసుకునే దుస్తులు, మేకప్, నెయిల్ పాలిష్ ఇంకా ఏదైనా అది పూర్తిగా డార్క్ టోన్ తో ఆశ్చర్యపరిచేవే. షర్ట్ బటన్ తీసేసి.. ఓర చూపులతో తెలుగమ్మాయి తన ఎంపికలు తన మనసును ఆవిష్కరిస్తున్నాయి. శ్రుతి ఇప్పుడు కూడా మరోసారి డార్క్ థీమ్ తో ఆశ్చర్యపరిచింది. డార్క్ బ్లాక్ ఇన్నర్.. దానిపై డార్క్ కలర్ మెస్సీ డిజైనర్ కోట్ శ్రుతి లుక్ ని హాట్ గా మార్చేశాయనడంలో సందేహం లేదు. ఇక చేతి వేళ్లకు నెయిల్ పాలిష్ మొదలు చేతికి గాజులు, చెవులకు లోలాకులు, వేలికి ఉంగరాలు ఇలా ప్రతిదీ బ్లాక్ థీమ్ తో ఎంతో డిఫరెంట్ గా కనిపించాయి. ప్రస్తుతం ఈ డిఫరెంట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. శ్రుతి హాసన్ తదుపరి ఇండియాస్ బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ సలార్ లో కనిపించనుంది. ప్రభాస్ సరసన శ్రుతి తొలిసారి కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి కేజీఎఫ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. హొంబలే ఫిలింస్ దాదాపు 400 కోట్ల బడ్జెట్ తో రూపొందిస్తోందని కథనాలు వచ్చాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101